



19వ వసంతంలోకి ...
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 9 జనవరి 2026 పేజీలు 9

చైనీస్ మాంజాపై కొరడా ఝుళిపించిన

# హైదరాబాద్ నగర పోలీసులు

▶▶ రూ.1.24కోట్ల విలువైన నిషేధిత చైనా మాంజా స్వాధీనం చేసుకున్నాం-నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్.....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సంక్రాంతి పండుగ వేళ పర్యావరణానికి, పక్షులకు హాని కలిగించే నిషేధిత చైనీస్ మాంజా (నైలాన్/సింథటిక్ దారం) విక్రయాలను అరికట్టేందుకు హైదరాబాద్ నగర పోలీసులు విస్తృత చర్యలు చేపట్టడం జరిగిందని, నగర పోలీస్ కమీషరేట్ పరిధిలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో రూ. 1.24కోట్ల విలువైన నిషేధిత చైనా మాంజాను పెద్ద ఏత్తున స్వాధీనం చేసుకున్నట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ... మిగతా 7లో



జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# అభివృద్ధి పనులకు శ్రీకారం



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో నీటి సమస్య పరిష్కార దిశగా బోరు వేయించే కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై,పనులను ప్రారంభించారు. గురువారం జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి, మాట్లాడుతూ, ప్రజల అవసరాల ను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే తమ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా కాలనీ అభివృద్ధికి నిరంతరం సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సుధీర్ రెడ్డి, జయచంద్రా రెడ్డి చారిటబుల్ ట్రస్టుని ఆదర్శంగా తీసుకుని తాను జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ స్థాపించడం జరిగిందని, ఆ ట్రస్ట్ ద్వారా అభివృద్ధి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ఎన్నో మంచి పనులు చేస్తున్న జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, జగదీష్ యాదవ్, మహేష్ రెడ్డి,యాదగిరి, సాయి నగర్ కాలనీ అధ్యక్షులు యుగెందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రవిందర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి,బీమిడి వెంకట్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఏ సమస్య ఉన్నా చెప్పండి : మాజీ మంత్రి



అమీర్ పేట,మేజర్ న్యూస్:సనత్ నగర్ డివిజనులోని లోధా కాసా పేరడీసో అపార్ట్మెంట్ వాసులు ఏ సమస్య ఉన్నా తనకు చెప్పాలని మాజీ మంత్రి.. సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు.ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రిని అపార్ట్మెంట్ వాసులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సత్కరించారు.తమ అపార్ట్మెంటుకు రావలసిందిగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికంగా ఎటువంటి సమస్యను ఎదుర్కొన్నా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.తగిన విధంగా సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చారు.అపార్ట్మెంట్ వాసుల ఆహ్వానాన్ని మన్నించి తాను తప్పకుండా అక్కడకు విచ్చేస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో లోధా కమిటీ అధ్యక్షులు మందాలిక శర్మ, ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, కార్యదర్శి శ్రీధర్,కోశాధికారి కేవస్ సుబ్రహ్మణ్యం,అనుబంధ కోశాధికారి రమణ,ఎంసీ సభ్యుడు సునీల్ గామిని తదితరులున్నారు.

# గోదావరి ఫేజ్- 2&3 ప్రాజెక్ట్

# 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలి

నీటి శుద్ధి కేంద్రాలు,పైప్ లైన్ నిర్మాణంపై ఎండీ అశోక్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్-2?3 ప్రాజెక్ట్ పనులను డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డీ అధి కారులను ఆదేశించారు. మిగతా 7లో



## విశ్వ ఆయుర్వేద పరిషత్ మహిళా ప్రకోష్ఠ్ తెలంగాణ ఆధ్వర్యంలో డబ్ల్యుఏపీకాన్26 బ్రోచర్ ఆవిష్కరణ




సోమాజిగూడ /మేజర్ న్యూస్: విశ్వ ఆయుర్వేద పరిషత్ మహిళా ప్రకోష్ఠ్ తెలంగాణ ఆధ్వర్యంలో మంగళవారం డబ్ల్యుఏపీకాన్26 బ్రోచర్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో ఫిబ్రవరి 6, 7 తేదీల్లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లోని బీఆర్‌కేఆర్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్‌కేఆర్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ చ. రామాదేవి, ఎర్రగడ్డ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి సూపరింటెండెంట్ మమత కస్తూరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డా. దుర్గాప్రసాద్, డా. శారంగపాణి, డా. విజయగణేష్ రెడ్డి, డా. వై. శ్రీనివాసులు, డా. టి. ప్రేమానంద రావు సహా పలువురు మహిళా అధ్యాపకులు, వైద్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. విశ్వ మంగళ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది అండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు, వైద్యులు ఉత్సాహంగా పాల్గొని బ్రోచర్ ఆవిష్కరణను విజయవంతం చేశారు. డబ్ల్యుఏపీకాన్26లో పాల్గొనే మహిళా ప్రతినిధులు జనవరి 10లోపు నమోదు చేసుకుని ప్రారంభ రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. విశాఖపట్నంలో జరగనున్న ఈ సదస్సులో ఆయుర్వేద రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చలు జరగనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన ప్రముఖులు, పాల్గొన్న వారందరికీ విశ్వ ఆయుర్వేద పరిషత్ మహిళా ప్రకోష్ఠ్ తెలంగాణ కృతజ్ఞతలు తెలియజేసింది.

## 2026 సీజన్‌కు కూడా ఆర్‌సీబీ మహిళల జట్టు ప్రిన్సిపల్ స్పాన్సర్‌గా కజారియా టైల్స్

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో నంబర్‌వన్ టైల్స్ కంపెనీగా గుర్తింపు పొందిన కజారియా సిరామిక్స్ లిమిటెడ్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మహిళల జట్టుతో తమ భాగస్వామ్యాన్ని 2026 సీజన్‌కు కూడా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా, కజారియా టైల్స్ మరోసారి రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మహిళల జట్టుకు ప్రిన్సిపల్ స్పాన్సర్‌గా వ్యవహరించనుంది. 2023లో ప్రారంభమైన మహిళల టీ20 లీగ్ తొలి సీజన్ నుంచే ఆర్‌సీబీ మహిళల జట్టుతో కజారియా టైల్స్‌కు బలమైన అనుబంధం కొనసాగుతోంది. ఈ విజయవంతమైన భాగస్వామ్యం కేవలం బ్రాండ్ ప్రాచుర్యానికి మాత్రమే కాకుండా, మహిళల క్రికెట్ అభివృద్ధికి దోహదపడే విధంగా ముందుకు సాగుతోంది. ఈ సహకారం ద్వారా మహిళా క్రీడాకారిణులకు మరింత ప్రోత్సాహం లభిస్తున్నట్లు సంస్థ తెలిపింది. బ్రాండ్ ప్రచారాన్ని మించిన లక్ష్యాలతో మహిళల క్రికెట్ వ్యవస్థకు సార్థకమైన మద్దతు అందించడమే కజారియా టైల్స్ ప్రధాన ఉద్దేశమని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. మహిళా సాధికారతను ప్రోత్సహించే దిశగా కజారియా తీసుకుంటున్న చర్యల్లో ఈ స్పాన్సర్‌షిప్ ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు. ఈ భాగస్వామ్యంపై రిషి కజారియా, కజారియా సిరామిక్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ, “మహిళల టీ20 లీగ్ ప్రారంభం నుంచే ఆర్‌సీబీ మహిళల జట్టుతో మా అనుబంధం ఒక సాధారణ స్పాన్సర్‌షిప్‌ను మించి ఉంది. మహిళా సాధికారత కజారియాలో ఒక ముఖ్యమైన విలువ. మా మహిళా క్రికెటర్లు నేటి తరం యువతకే కాదు, పెద్ద కలలు కనే ప్రతి చిన్నారి అమ్మాయికి ఆదర్శప్రాయులు. వారి ప్రయాణంలో భాగస్వాములమవడం పట్ల మాకు గర్వంగా ఉంది” అని తెలిపారు. అదేవిధంగా రాజేష్ మేనన్, ఆర్‌సీబీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ, “మహిళల టీ20 లీగ్ ఆవిర్భావం నుంచే కజారియా టైల్స్ మా మహిళల జట్టుకు విలువైన భాగస్వామిగా ఉంది. వారి నిరంతర మద్దతు మహిళల క్రికెట్‌ను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించింది. రాబోయే సీజన్లలో ఈ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించుకోవాలని ఆశిస్తున్నాం” అని పేర్కొన్నారు.




## పంచరాత్రాగమ శాస్త్రప్రవీణుడు ‘ఆచ్చి వేణుగోపాలచారి’ వైష్ణవసమాజానికే గర్వకారణం : డా.కేవీ రమణాచారి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :శ్రీవెంకటేశ్వర సుప్రభాతం కర్త (ఆలపించిన వారు–ఘంటసాల) ఆచ్చి వేణుగోపాలచారి(1926–2026) శతజయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. త్యాగరాయగానసభలో ఈ వేడుక జరిగింది. సినీకవిగా, దర్శకునిగా ,పంచరాత్రాగమ శాస్త్రప్రవీణునిగా ఆచ్చి వేణుగోపాలచారి కీర్తి పొందారు. తెలంగాణ గర్వించదగ్గ సాహితీవేత్తగా ఎదిగారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వ పూర్వ సలహాదారు డా.కేవీ రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వైష్ణవ సామాజికవర్గంలో, సంప్రదాయంలో ఆచ్చివారి వంశం గొప్పదని కీర్తించారు. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దైవ యాజ్ఞికాలు, కళ్యాణాలు 40యేళ్ళకు పైగా చేయించిన ఘనత ఆచ్చివారిదని డా.కేవీ ప్రశంసించారు. శ్రీవెంకటేశ్వరస్వామి పై రాసిన భక్తిగీతం రెండు తెలుగురాష్ట్రాల్లో సినిమాథియేటర్ల ‘షో’లకు ప్రభాత గీతంగా మోగి తెలుగు ప్రజల జీవనంలో ఆధ్యాత్మిక చైతనాయన్ని తీసుకువచ్చిందని అన్నారు. ‘నమో వెంకటేశా..నమో తిరుమలేశా! భక్తిగీతం ఓ తరాన్నే భక్తిపారవశ్యంలో నింపిందన్నారు. ఉమ్మడి ఏపీలో ఈ తెలంగాణ సినీభక్తికవికి సరైన ఆదరణ రాలేదని ఆయన ఆవేదన చెందారు. ఆచ్చి కుటుంబసభ్యులు ఈ శతజయంతి వేడుకలను సంవత్సరమంతా జరిపేందుకు పూనుకోవడం గర్వించదగ్గ పరిణామమని, ఇది వైష్ణవ సమాజానికే గర్వకారణమని డా.కేవీ పేర్కొన్నారు. యాదగిరి గుట్ట ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాచార్యులు మాట్లాడుతూ ఆచ్చి వేణుగోపాలాచారి యజ్ఞకర్తగా చేసే యజ్ఞాలు గొప్పవని అన్నారు. ఆచ్చి వారి కుటుంబం నుండి మరో వేణుగోపాలాచారి రావాలని ఆకాంక్షించారు. సంతోష్‌నగర్ వెంకటేశ్వర టెంపుల్ ప్రధాన అర్చకులు ఎన్.శ్రీనివాసాచార్యులు ,ఎన్.చంద్రశేఖర్(ఛైర్మెన్ తిరుమల బ్యాంక్), గాయని గాయత్రి నారాయణన్, డా.ఏ.వై.చారి అతిథులుగా హాజరయ్యారు. డా.వీవీరామారావు వ్యాఖ్యానం అందించారు. ఆచ్చి వేణుగోపాలచారి రచించిన సినీభక్తిగీతాలను , ప్రైవేట్ గీతాలను గాయనీ గాయకులు ఈ సందర్భంగా ఆలపించారు. నరహరి, డా.అపర్ణ,డా.వాణి, పద్మలత, హర్షిణి, మైథిలి–తదితర ఆచ్చి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. పంచరాత్రాగమాన్ని నేర్చుకుంటున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ఆచ్చివారి శతజయంతి ప్రత్యేక సంచిక విడుదల చేయడం , తదితర కార్యక్రమాలను చేయనున్నట్లు కుటుంబసభ్యులు పేర్కొన్నారు.

## నాటు నాటు రుచులతో ఎల్లిపాయకారం ఎక్స్‌ప్రెస్ ప్రారంభం - ఫుడ్ అవుట్‌లెట్ ప్రారంభించిన సెలబ్రిటీలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్ నగరంలోని నానక్‌రామ్‌గూడలో ప్రముఖ ఆహార బ్రాండ్ ఎల్లిపాయకారం ఎక్స్‌ప్రెస్ నూతన అవుట్‌లెట్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సినీ, ఎంటర్టైన్మెంట్ కు చెందిన పలువురు సెలెబ్రేటీలు హాజరై సందడి చేశారు. ముఖ్యంగా మసుదా సినిమా ఫేమ్ నటి బంధవి శ్రీధర్, ఐఫా అవార్డు విజేత, సంగీత దర్శకుడు కళ్యాణ్ నాయక్, బిగ్‌బాస్ 9 ఫైనలిస్ట్ డెమోన్ పవన్, మిస్ ఇండియా తెలంగాణ 2023 ఊర్మిళ చౌహాన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నూతనంగా ప్రారంభమైన ఈ ఎల్లిపాయకారం ఎక్స్‌ప్రెస్ అవుట్‌లెట్‌లో సంప్రదాయ రుచులతో పాటు ఆధునిక శైలిలో తయారు చేసే వివిధ రకాల ప్రత్యేక వంటకాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఫౌండర్స్ గంగా విరాజ్ కోట, సాయిశ్రీ తెలిపారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు ప్రత్యేకమైన నాటురుచులను ఫాస్ట్ ఫుడ్ తరహాలో ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఎల్లిపాయకారం ఎక్స్‌ప్రెస్ – నానక్‌రామ్‌గూడ అవుట్‌లెట్ను సిద్ధి వినాయక ఫుడ్ ? బేవరేజ్ కంపెనీ నుంచి ప్రారంభించినట్టు చెప్పారు. ఎల్లిపాయకారం, చికెన్ వేపుడు, ప్రాన్స్ ఫ్రై రోస్ట్, బిర్యానీ.. వంటి ఎన్నో రకాల ఫుడ్ ఐటమ్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పరిశుభ్రత, నాణ్యతకు పెద్దపీట వేస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని నిర్వాహకులు స్పష్టం చేశారు. అన్ని రకాల ఈవెంట్స్ కి క్యాటరింగ్ సర్వీస్ కూడా అందిస్తామని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన అతిథులు, ఎల్లిపాయకారం ఎక్స్‌ప్రెస్ బ్రాండ్ భవిష్యత్తులో మరిన్ని శాఖలను ప్రారంభించి యువతతో పాటు కుటుంబాలకూ నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందిస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.




## నైపుణ్యాల హేల.. హీథమ్స్ ‘యూత్ ఫెస్ట్’



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; నగరంలోని హీథమ్స్ (హిందూస్తాన్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ స్కిల్స్) అకాడమీ వార్షిక వేడుకలు అంబరాన్నంటాయి. గురువారం నగరంలోని వివాహ రిసార్ట్‌లో నిర్వహించిన యూత్ ఫెస్ట్ – స్నాతకోత్సవం 2026 విద్యార్థుల కేరింతలు, సాంస్కృతిక ప్రదర్శనల మధ్య ఉత్సాహంగా సాగింది. ఫ్యాషన్ డిజైన్, మేకప్ ఆర్టిస్ట్రీ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన 120 మంది విద్యార్థులకు ఈ వేడుకలో పట్టాలను ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.ఎల్. ఆనంద్ రావు మాట్లాడుతూ.. దేశంలో వ్యవసాయం తర్వాత వస్త్ర, ఫ్యాషన్ రంగమే రెండో అతిపెద్ద పరిశ్రమ అని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఫ్యాషన్ రంగంలో యువతకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 40 శాతం స్కాలర్‌షిప్: డైరెక్టర్ రఫీ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అకాడమీ డైరెక్టర్ రఫీ ఎం. మాట్లాడుతూ.. భారతదేశాన్ని ప్రపంచ నైపుణ్య రాజధానిగా మార్చాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. యువతను ప్రోత్సహించేందుకు అకాడమీ తరపున విద్యార్థులందరికీ 40 శాతం స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నట్లు ప్రకటించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ ఏ.ఆర్. కమల్ రాయ్ విద్యార్థుల నైపుణ్యాలను అభినందించారు. నృత్యాలతో హోరెత్తించిన యువతస్నాతకోత్సవం అనంతరం జరిగిన యూత్ ఫెస్ట్‌లో విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ, పాశ్చాత్య నృత్యాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఫ్యాషన్ రంగంలో తమదైన ముద్ర వేయాలనే పట్టుదలతో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. కార్యక్రమంలో అకాడమీ సిబ్బంది సల్మా, పరశురాం, ముస్కాన్, దీక్షిత్, విష్ణువి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. అమీర్‌పేట కేంద్రంగా పనిచేస్తున్న హీథమ్స్ అకాడమీ ఫ్యాషన్ డిజైన్, మేకప్ ఆర్టిస్ట్రీ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నైపుణ్య శిక్షణ అందిస్తూ యువతకు ఉపాధి మార్గాలను చూపుతోంది.

## వాసవి క్లబ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో 2026 క్యాలెండర్ ఆవిష్కరణ




జూబ్లీహిల్స్; జూబ్లీహిల్స్ వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలతో పాటు సభ్యుల ఐక్యతకు కృషి చేస్తోందని ధనక్రాఫ్ సైన్స్ మేనేజింగ్ డైరెక్టర్, క్లబ్ కమిటీ సభ్యులు పబ్బతి రవికుమార్ అన్నారు. గురువారం ధనక్రాఫ్ సైన్స్ కార్యాలయంలో వాసవి క్లబ్ జూబ్లీహిల్స్ వారి నూతన సంవత్సర 2026 క్యాలెం డర్‌ను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ క్యాలెండర్ సభ్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్ కొత్త వెంకటేశ్వరరావు, ప్రముఖ సినీ నిర్మాత, క్లబ్ కమిటీ సభ్యులు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, జోన్ చైర్మన్ కొమ్మూరు రమేష్, సెక్రటరీ సింగం రమేష్, ట్రెజెరర్ నడింపల్లి రాఘవేందర్ పాల్గొన్నారు. అలాగే అన్నపూర్ణ పథకం డిస్ట్రిక్ట్ చైర్మన్ కొండూరు శ్రీనివాస్, క్లబ్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్, కమిటీ సభ్యులు వెలుపల్లి వెంకటేష్, పోతుగంటి నరసింహులు, సన్నిధి సత్యనారాయణ, ఉడతా సీతారామ్, కడిమిచెర్ల వెంకట రాజారావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మూసాపేట్ ప్రగతి నగర్‌లో బస్తీ బాట కార్యక్రమం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ ప్రగతి నగర్‌లో ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బస్తీ బాట కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖకు చెందిన డీఈ, ఏడీ, ఏఈ అధికారులు పాల్గొని ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రగతి నగర్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు విద్యుత్ సమస్యలను స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తరచూ జరుగుతున్న విద్యుత్ అంతరాయాలు, లో వోల్టేజ్ సమస్యలు, పాత విద్యుత్ మౌలిక సదుపాయాల కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. అలాగే కొత్త వీధి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు, అదనపు ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని కోరుతూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భూమల అశోక్, ప్రధాన కార్యదర్శి జిట్టా సునీల్ కుమార్ యాదవ్, సభ్యులు ప్రభాకర్ గౌడ్‌తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



# రోడ్డుపై యాక్సిడెంట్ అయిన వారికి వైద్య సహాయం అందించడం ఎంతో ముఖ్యం : జేటిసి రమేష్




ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రోడ్డుపై యాక్సిడెంట్ అయిన వారికి వైద్య సహాయం అందించడం చాలా ముఖ్యం అని జేటిసి రమేష్ అన్నారు. రోడ్ ప్రమాద బాధితులకు సహాయం చేయడానికి మనం అందరం ముందు ఉండాలి సీపీఆర్ చెయ్యటంలో అందరం అవగాహన కలిగి ఉండాలి, సీపీఆ సమయంలో సహాయం చేసేవిధంగా ఉండాలని అన్నారు.గురువారం నాగోల్ ఇంచార్జ్ ఆర్టీఓ అమర్నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్ నాగోల్ నందు కామినేని హాస్పిటల్ వారి సౌజన్యం తో డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ కి వచ్చిన హెవీ మోటార్ డ్రైవర్స్ కు సిపిఆర్, బేసిక్ లైఫ్ సపోర్ట్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ వి ఐ లు శ్రీధర్, అనిత,శీతల్, ఆర్టీఏ మెంబెర్ సురేష్ లాల్, కామినేని హాస్పిటల్స్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు సత్యనార్యణతో పాటు డాక్టర్ సాయి కిరీటి, రాధా, జ్ఞానేశ్వర్ ,విష్ణు,దీపక్ సాయి కార్తీక్ నాగోల్ ఇన్స్ట్రక్టర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# గడువు ముగిసిన భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీకి మార్గదర్శకాలు

## - నాన్ హైరైజ్ భవనాలకు మాత్రమే వర్తింపు : జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ వెల్లడి

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):భవన అనుమతి గడువు ముగిసినప్పటికీ అనుమతించిన ప్లాన్ల ప్రకారమే నిర్మాణం పూర్తిచేసిన నాన్ హైరైజ్ భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ () జారీకి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గురువారం మార్గదర్శకాలను విడుదల చేసింది.

భవన అనుమతులు పొంది, గడువు లోపల ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ పొందలేకపోయినప్పటికీ అనుమతించిన ప్లాన్ల మేరకు నిర్మాణం పూర్తి చేసిన భవనాలకు ఈ మార్గదర్శకాలు వర్తిస్తాయని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు.

ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేకపోవడం వల్ల నీటి, విద్యుత్ కనెక్షన్లు (, ) పొందడంలో కొనుగోలుదారులు, భావి గృహ యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో పాటు, బ్యాంకు రుణాల విషయంలో కూడా సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. అదనపు పెనాల్టీలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వెల్లడించారు.

కేసు1:భవన అనుమతి గడువు ముగిసిన తేదీ నుంచి రెండు సంవత్సరాల లోపు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసినట్లయితే, రూల్26 ప్రకారం పెండింగ్ భవన అనుమతి ఫీజులు, లింక్ రోడ్ ఛార్జీలు, ఛార్జీలు తదితర వర్తించే రుసుములు వసూలు చేసి దరఖాస్తును పరిశీలిస్తారు.

కేసు2:భవన అనుమతి గడువు ముగిసిన తేదీ నుంచి రెండు సంవత్సరాల




తరువాత ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేస్తే, దరఖాస్తు తేదీ నాటికి మొత్తం నిర్మిత విస్తీర్ణానికి వర్తించే అన్ని రుసుములు, ఛార్జీలు వసూలు చేస్తారు. రెండు సందర్భాల్లోనూ, తప్పనిసరి సెట్ బ్యాక్ లో (ఫ్రంట్ సెట్ బ్యాక్ మినహా) 10 శాతం లోపు వ్యత్యాసాలు ఉన్న భవనాలకే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌ను పరిగణనలోకి తీసుకుంటామని జీహెచ్ఎంసీ స్పష్టం చేసింది.

ఈ మార్గదర్శకాలు నాన్ హైరైజ్ భవనాలకు మాత్రమే వర్తిస్తాయని వెల్లడించింది. ఈ నిర్ణయంతో పెద్ద సంఖ్యలో పౌరులు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ పొందే అవకాశం కలుగుతుందని, మౌలిక సదుపాయాల కనెక్షన్లు సులభతరం అవుతాయని అధికారులు తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య హెచ్చరిక

## జాతీయ రోడ్డు భద్రత మహోత్సవ 2026 సందర్భంగా ర్యాలీ







ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి : హైదరాబాద్ నగరంలోని రోడ్లపై వాహనదారులు నిర్లక్ష్యంగా నడుచుకోవడం తో ప్రమాదాలు పెరుగుతున్నాయని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య హెచ్చరించారు. గురువారం విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగల్ క్రాస్ రోడ్ నందు ట్రాఫిక్ నియంత్రణ, వాహన తనిఖీల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసీపి కృష్ణయ్య మాట్లాడుతూ, వాహనదారులకు అవగాహన కల్పిస్తూ, చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎవరి పైన అయిన కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ కృష్ణయ్య తెలిపారు .ప్రతి రోజు నగర రోడ్లపై వందలాది వాహనాలు తిరుగుతున్నాయి. కానీ కొంతమంది వాహనదారులు హెల్మెట్ లేకుండా, లైసెన్స్ లేకుండా,మద్యం సేవించి వాహనాలు నడపడం, సిగ్నల్స్‌ను పట్టించుకోకుండా దూసుకెళ్లడం వంటి చర్యలతో తమ ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం కలిగిస్తున్నారు. ఇది అసహించదగ్గ విషయం అని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా తీవ్ర నేరమని, మైనర్లకు వాహనాలను ఇచ్చి డ్రైవింగ్ చేయించడం కూడా చట్టపరమైన శిక్షార్హమని ఆయన స్పష్టం చేశారు. తల్లిదండ్రులు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఇక సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు."తెలియని వ్యక్తులు ఫోన్ చేసిన, మెసేజ్ పంపి బ్యాంకు అకౌంట్ వివరాలు, ఓటీపీలు అడుగుతారు. వారు చెప్పిన మాటలు నమ్మి సమాచారం ఇవ్వకూడదు. అలాంటి మోసాలు ఆర్థిక దోపిడీలకు దారితీస్తాయని తెలిపారు. అదే విధంగా నగరంలో విచ్చలవిడిగా గంజాయి క్రమ విక్రయాలు జరుగుతున్నాయని, యువతలో మాదక ద్రవ్యాల వ్యసనం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. యువత గంజాయి బానిసలై తమ జీవితాలను చీకటి లోకి నెట్టుకుంటున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై, వారు ఎవరితో తిరుగుతున్నారు, ఏ ప్రదేశాలకు వెళ్తున్నారనే విషయాలను గమనించాలి" అని ఆయన సూచించారు. ప్రజల సహకారం లేకుండా నేరాలను అరికట్టడం సాధ్యం కాదు. మీ ప్రాంతంలో ఎక్కడైనా గంజాయి విక్రయాలు లేదా అక్రమ కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మీ పేర్లు గోప్యంగా ఉంచి చర్యలు తీసుకుంటాం అని ఏసీపీ కృష్ణయ్య హామీ ఇచ్చారు. రోడ్లపై నిబంధనలు పాటించండి. హెల్మెట్ ధరించండి. సిగ్నల్స్ వద్ద ఆగండి. మీరే కాదు,
మీ కుటుంబం కూడా మీ కోసం ఎదురు చూస్తోంది. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చు, ప్రాణాలను రక్షించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ మహమ్మద్ మక్బూల్ జానీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బాలికల విద్యకు కేటాయించిన నిధుల దుర్వినియోగం అత్యంత దుర్మార్గం..

### బంకర్ బెడ్స్ టెండర్లలో కుంభకోణం సీబీఐ విచారణ చేయాలి.. జీడి విక్రమ్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు బంకర్ బెడ్స్ టెండర్లలో జరిగిన సుమారు రూ.100 కోట్ల కుంభకోణంపై వెంటనే సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తో కలిసి జీడి విక్రమ్ కమిషనర్ డైరెక్టర్, పాఠశాల విద్యా శాఖ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ వపాఠశాలల కోసం కొనుగోలు చేసిన బంకర్ బెడ్స్ టెండర్లలో భారీ అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా టెండర్లు కేటాయించడం, నాసిరకం సామగ్రి సరఫరా చేయడం ద్వారా కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగమైందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, స్వతంత్ర సంస్థ అయిన సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.బాలికల విద్యకు కేటాయించిన నిధుల దుర్వినియోగం అత్యంత దుర్మార్గమని, దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకునే వరకు బీఆర్ఎస్వీ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

# తెలుగు భాష ప్రాముఖ్యత భేష్

### - తెలుగు భాష శిక్షణ ఇచ్చేందుకు సుముఖం -మొదటి లాంగ్వేజ్ హిందీ ఉన్నవారికి సైతం బోధన -అశ్వీత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ -పాల్గొన్న సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు నాదెండ్ల పాపారావు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహేంద్ర అశ్విత గృహ సముదాయ ప్రాంగణంలో తెలుగు భాష శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ప్రారంభ కార్యక్రమాన్ని ప్రముఖ రచయిత, గృహ సముదాయ నిర్వాసితులు ఎన్ సుదర్శన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషా విశిష్టత, అవశ్యకత గురించి ఉదాహరణలతో పాటు వివరించారు. శిక్షణ తరగతులను ప్రతి సోమవారం బుధవారం, శుక్రవారం విశ్వంత ఉపాధ్యాయురాలు విజయ విఠల్ అంగీకరించి తెలుగు భాష ఉచ్ఛరణ, హిందీ మాతృభాష వారికి స్పష్టంగా అర్థమయ్యే విధంగా బోధించడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. కార్యక్రమంలో అశ్విత సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాదేండ్ల పాపారావు కూడా పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు ఫిర్యాదు చేసిన అశోక్ నగర్ బస్తీ వాసులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: అశోక్ నగర్‌లో నిర్మాణంలో ఉన్న మూడంతస్తుల భవనం గత కొన్ని సంవత్సరాలుగా నిర్మాణ పనులను అర్ధాంతరంగా ఆపివేయట మూలంగా ఆ భవనంలో అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నాయని బస్తీ మహిళలు గురువారం రోజున బీజేపీ నాయకులు రవి ప్రసాద్ గౌడ్‌కు తెలిపారు. వెంటనే వారాసిగూడా పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయగా ఎస్సై మల్లికార్జున్ గౌడ్ కి బస్తీ మహిళలు ఫిర్యాదు చేయగా ఎస్సై మల్లికార్జున్‌కి బస్తీ మహిళలు ఫిర్యాదు చేసి ఆ భవనంలోకి ఎవరు ప్రవేశించకుండా చూడాలని పోలీసు వారికి ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో బస్తీ కమిటీ అధ్యక్షులు ఓం ప్రకాష్ ముదిరాజ్, శ్యామ్ రాజ్, సతీష్ నేత, అనిల్, మాణిక్యం సత్యనారాయణ, అశోక్, మాధవి, తదతర బస్తీవాసులు పాల్గొన్నారు.

# గీతంలో సంక్రాంతి సంబరాలు..

## సంప్రదాయాల సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రదర్శించిన విద్యార్థులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం సంక్రాంతి సంబరాలను ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించారు. మన దేశ గొప్ప వ్యవసాయ వారసత్వాన్ని ఈ వేడుకలు ప్రతిబింబించాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల సంక్రాంతి సంప్రదాయాల సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రదర్శించాయి. మొత్తంమీద పంటల వేడుక యొక్క రంగులు, సంప్రదాయాలు పండుగ స్ఫూర్తిని సజీవంగా నిలిపాయి. పలు విభాగాల విద్యార్థులు, అధ్యాపకుల మధ్య ఐక్యత, సామరస్యాన్ని సూచిస్తూ భోగి మంటల ను వెలిగించడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. గొబ్బెమ్మలతో అలంకరించిన సాంప్రదాయ రంగోలి (ముగ్గు) డిజైన్లు, గాలిపటాలు ఎగురవేయడం, సంప్రదాయ దుస్తులలో విద్యార్థులు చేసిన ఆకర్షణీయమైన జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో ప్రాంగణమంతా ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదేశంగా మారింది. ఈ వేడుకలలో ముఖ్యాంశాలలో ఒకటి, వ్యవసాయంలో రైతుకు అండదండలుగా నిలిచే పశువుల పట్ల కృతజ్ఞతను సూచించే తెలుగు రాష్ట్రాల విలక్షణమైన సంక్రాంతి ఆచారమైన సాంప్రదాయ గంగిరెద్దులు, పండుగ శోభను మరింత ఇనుమడింపజేశాయి. నేటి యువతకు పురాతన పంటల సంప్రదాయాలను పరిచయం చేయడానికి గాను ఎడ్ల బండి సవారీలు కూడా నిర్వహించారు.

అరటి ఆకులపై వడ్డించే సాంప్రదాయ బంతి భోజనం, దీనికి అదనంగా చెరుకు రసం ఈ వేడుకలలో కీలక ఆకర్షణగా నిలిచాయి. గీతంలోని ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యూమానిటీస్.. ఇలా అన్ని విభాగాల విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొని, పండుగ అనుభవాన్ని మరుపురాని జ్ఞాపకంగా పదిలం చేసుకున్నారు.తెలుగు సంస్కృతి సారాన్ని ప్రతిబింబించే శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. ఉల్లాసభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రాంగణ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చాయి. సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటానికి, సమగ్ర ప్రాంగణ వాతావరణాన్ని ప్రోత్సహించడంలో గీతం యొక్క నిబద్ధతను ఈ వేడుకలు పునరుద్ఘాటించాయి. ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ పర్యవేక్షణలో, విద్యార్థి క్లబ్ అన్వేషణ ఈ సంక్రాంతి సంబరాలను నిర్వహించింది.

## జీవనాధారం ఉంటే సంబరం - సంబరం అంటే పండుగ

### కాంగ్రెస్ నాయకురాలు సత్తూర్ శిరీష



కూకట్ పల్లి మేజర్ న్యూస్: అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ సంక్రాంతి పండుగ సందర్భంగా 124 డివిజన్ ఆల్విన్ కాలనీ లో నివసించే శివలీల అనే పేదింటి ఆడ బిడ్డకు పూల వ్యాపారం చేసుకుని కొత్త జీవితం ప్రారంభించాలని 5000/- రూపాయలు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ చిరు వ్యాపారమైనా చేసుకుంటూ తమ స్వశక్తి తో ముందుకెళ్లాలని కోరారు. మహిళల కోసం తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని తెలిపారు.

## ఏఐఎంఐఎం (ఇంక్విలాబ్) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా మహమ్మద్ ఖాజా




హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ఏఐ ఎంఐఎం (ఇంక్విలాబ్) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా మహమ్మద్ ఖాజాను నియమిస్తున్నట్లుగా జాతీయ అధ్యక్షుడు ఖవి అబ్బాసి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రం అందజేశారు. గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ, ప్రస్తుతము ఉన్న పార్టీలకు భిన్నంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తమ పార్టీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పైసా తీసుకోకుండా భవిష్యత్తు ఎన్నికల్లో పోటీ చేసేవారు తమ పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో 300 డివిజన్లో అభ్యర్థులను నిలుపుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన పలువురికి పార్టీ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి ఆజాద్ సమీరుల్లా, జాతీయ యువజన అధ్యక్షుడు ఇబ్రహీం, మహిళా అధ్యక్షురాలు షేక్ రఫత్ జాన్, ఎండి ఖాసి, ఎండి జమీర్ పాల్గొన్నారు.

# సిపిఐ 100 సంవత్సరాల చరిత్ర మహోన్నతమైనది

### - సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :సిపిఐ 100 సంవత్సరాల చరిత్ర మహోన్నతమైనదని పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ టి నరసింహ అన్నారు.అసమానత, దోపిడీ, మతతత్వం, కార్పొరేట్-ఫాసిస్ట్ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలను తీవ్రతరం చేయాలనీ పిలుపునిచ్చారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించే జనసేవాదళ్ భారీ కవాతు పురస్కరించుకొని హైదరాబాద్, నారాయణగూడ లో గురువారం సిపిఐ జనసేవ దళ్ శిక్షణ కార్యక్రమాన్ని ఈ.టి. నరసింహ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం ప్రసంగిస్తూ వలసవాద వ్యతిరేక ప్రతిఘటన, రాజీలేని కార్మికులు మరియు రైతుల పోరాటాల ద్వారా నిర్మించబడ్డ సిపిఐ 100 సంవత్సరాల చరిత్ర మహోన్నతమైనదని తెలిపారు. సిపిఐ శతాబ్ది ముగింపు సందర్భంగా ఈ నెల18 న ఖమ్మం నగరంలో లక్షలాదిమందితో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలనీ ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎస్. ఛాయాదేవి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి. స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, కార్యవర్గ సభ్యులు నిర్లేకంటి శ్రీకాంత్, కంపల్లి శ్రీనివాస్, షంషుద్దీన్, జిల్లా సమితి శక్రి భాయ్, ఆరుట్ల రాజ్ కుమార్, జనసేవాదళ్ శిక్షకులు మేకల శ్రీనివాస్, మరుపాక అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలి

### కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించడం తప్పని సరి అని గౌతం నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. గురువారం సంజయ్ నగర్ నుండి సత్యనారాయ ణ కేఫ్ కు వెళ్లే మార్గంలో రూ 13 లక్షలతో నూతనంగా నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ ప్రధాన రహదారి నిర్మాణ పనులో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచిం చారు. డివిజన్ లోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఏఈ దివ్యజ్యోతి, నాయకులు మేకల రాముయాదవ్, తదితరులు పాల్గొన్నారు

# ఆలయ అభివృద్ధిలో దాతల సహకారం అభినందనీయం : ఈవో లావణ్య



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :ప్రసిద్ధి చెందిన శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో దాతలు అంకంగారి సోమలింగం గౌడ్ ద్వారా ఓవర్ హెడ్ టాంకు నుండి దేవస్థాన ప్రాంగణమునకు వాటర్ పైపు లైన్ ఏర్పాటు, వాడకట్టు శ్రీకాంత్, సృజన దంపతులచే చేపట్టబడిన నిత్యావసర సరుకుల (ప్రొవిజన్స్) స్టోర్ రూము,పసుపులేటి కిరణ్, గురజాల రేవతి దంపతులు మరియు స్వర్గీయ రాగిఫణి నరసింహా చారి జ్ఞాపకార్థం కుమారుడు రాగిఫణి నాగేశ్వర్ చారి, వాణి దంపతులు నవగ్రహ మంటపము నుండి దుర్గా మాత ఆలయము వరకు గ్రానైట్ ఫ్లోరింగ్ పనులు పూర్తి అయిన సందర్భంగా గురువారం పూజా కార్యక్రమములు దాతలచే నిర్వహించబడినవి. ఈ సందర్భంగా ఆలయ ఈవో లావణ్య ఆలయ అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమన్నారు. కార్యక్రమములో ఆలయ కార్యనిర్వహణాధికారియన్. లావణ్య, చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్తలు దిండు ప్రవీణ్ గౌడ్, తోకటి కిరణ్ కుమార్, సింగంశెట్టి శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి జనుంపల్లి, నారాయణ్ దుర్గా రెడ్డి, కుకునూరి గోపాల్ రెడ్డి, పూల నాగరాజు, శ్రీమతి కె. కవిత, ఓరుగంటి నరేష్, బండిగారి శ్రీనివాస్ గౌడ్, ఎనుముల రవీందర్ రెడ్డి, శ్రీమతి యం. రాజేశ్వరి, అలయ అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయము ద్వారా దాతలకు వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ దాతలందరికీ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి వేద ఆశీర్వచనముతో పాటుగా స్వామి ప్రసాదములు, శేష వస్త్రములు అందించి సన్మానించడం జరిగింది. ఆలయమునకు భక్తుల ఆదరణ పెరుగుతున్నందున. వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మరిన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేయుటకు దాతలు ముందుకు రావాలని ఆలయ కార్యనిర్వహణాధికారి, చైర్మన్ ధర్మకర్తలు కోరారు.

### చందానగర్ డివిజన్ శుభోదయం కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి వినతి



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని శుభోదయం కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజ్ పనులు చేపట్టాలని కోరుతూ కాలనీ ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీకాంత్ రెడ్డి గురువారం ఎమ్మెల్యే గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని, సీసీ రోడ్డు, డ్రైనేజ్ పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

# ట్రాన్స్ కో అధికారులతో కలిసి కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని కృపా కాంప్లెక్స్, ఓల్డ్ నేరేడ్ మెట్, భగత్ సింగ్ నగర్ తదితర ప్రాంతా ల్లో గురువారం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్, ఎలక్ట్రికల్ డి.ఈ అన్వర్ భాష, ఇతర అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సంద ర్భంగా పెండింగ్ లో ఉన్న విద్యుత్ సమస్య లను ఆయన పరిశీలించారు. ముఖ్యంగా కృపా కాంప్లెక్స్ లో విద్యుత్ స్తంభాలను వెంటనే మార్చాలని, ఎల్బీనగర్ లో వంగిపోయిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి, నూతన స్తంభాలతో రీప్లేస్ చేయాలని కార్పొ రేటర్, డిఈ అన్వర్ భాషాను కోరారు. అలాగే భగత్ సింగ్ నగర్ లో రోడ్డు మధ్యలో ఉన్న సిమెంట్ స్తంభాలను షిఫ్ట్ చేయాలని, నూత న ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని కోరగా, వెంటనే ఆయా పనులు చేపట్టాలని డిఈ అన్వర్ భాషా, సంబంధిత అధికారుల ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడి ఈ చంద్రశేఖర్, ఏఈ క్రిస్టినా, లైన్ మెన్ లు, బీజే పి నాయకులు నందుయాదవ్, మురళీ గౌడ్, పవన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉల్లాసంగా ఉత్సాహంగా శివ శివాని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; శివ శివాని ఇన్నిట్యూట్ ఆఫ్ మానేజ్మెంట్లో రెండు రోజుల పాటు జరుగుతున్న 27వ సమన్వయ్ (మేనేజ్మెంట్ ఫెస్ట్) వేడుకలు ముఖ్య ఉద్దేశం విద్యార్థుల్లో నిర్వహణ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సమన్వయము మొదలగునవి నేర్చుకునే అవకాశం ఈ మేనేజ్మెంట్ ఫెస్ట్ ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ మేనేజ్మెంట్ ఫెస్ట్ లో 3000 మంది విద్యార్థులు ఐదు రాష్ట్రాల నుంచి సుమారు వంద కళాశాలల నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా శుభలేఖ సుఖ సుధాకర్ మాట్లాడుతూ నేటి ప్రపంచం చాలా వేగంగా మార్పులు జరుగుతున్నాయని... యువత టెక్నికల్ గా అడ్వాన్స్ గా ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈరోజు ఎంప్లాయిమెంట్ విధానం కూడా ఎన్నో మార్పులు వచ్చాయని.. బిజినెస్ లో కూడా గణనీయమైన మార్పులు వచ్చాయని దీనికి అనుకూలంగా విద్యార్థులు తమ జీవిత విధానాన్ని మార్చుకోవాలని ఆయన సూచించారు. లీడర్ షిప్ అంటే పదవి కాదు అది ఒక మనస్తత్వమని, ఇతరులను ప్రేరేపించే మార్గం తీసుకురాగల సామర్థ్యమేనని అలాంటి నాయకత్వమైన లక్షణాలను ప్రతి విద్యార్థి తనను తానుగా మార్చుకోవాలని తెలిపారు. సినిమా రంగంలో కూడా అప్పటితరం, తాము చాలా కష్టపడ్డ రోజులు ఉన్నాయని, ఈ రోజు ఎన్నో మార్పులు చూసామని.. ప్రస్తుతం వస్తున్న సినిమా తీసే విధానం, యాక్టింగ్ చేసే విధానంలో చాలా మార్పులను అలవర్చుకున్నామని ఆయన తెలిపారు.

ఎన్ని మార్పులు వచ్చినా తల్లిదండ్రులకు గురువులకు మనం ఇచ్చే గౌరవం ఎల్లప్పుడూ ప్రథమంగా ఉండాలని ఆయన సూచించారు. అదేవిధంగా గౌరవ అతిథి శ్రీధర్ నందిరాజు మాట్లాడుతూ, ఈ మేనేజ్‌మెంట్ ఫెస్ట్ విద్యార్థులకు తమ ప్రతిభను వెలికితీసే ఒక ముఖ్య వేదికగా నిలుస్తుందని అన్నారు. కేస్ స్టడీలు, పోటీలు మరియు ప్యానెల్ చర్చల ద్వారా సహకారం, పరస్పర అవగాహన మరియు సృజనాత్మక సమస్య పరిష్కార నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. రాబోయే రెండు రోజుల పాటు ఈ ఫెస్ట్ ద్వారా విద్యార్థులు నిపుణుల నుంచి విలువైన అనుభవాలను పొందుతూ, తమ ఆలోచనల పరిధిని విస్తరించుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ అండ్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డా. శైలేష్ సంపతి, వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి, ఇంచార్జి డైరెక్టర్ డా. ఎన్ఆర్ కెఎస్ చక్రవర్తి, సమన్వయ్ కోఆర్డినేటర్లు డా. పవన్ పటేల్, మాధవ్ మూర్తి , డా. పి గౌరీ కుసుమ , డా. కామేశ్వరి, కార్తీక్, విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సొమ్ము ప్రజలకు అందేలా కేంద్రం చూడాలి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశంలోని బ్యాంకులు, ఇన్సూరెన్స్ సంస్థలు, మ్యూచువల్ ఫండ్స్ లలో అన్ క్లెమ్డ్ గా మిగిలిపోయిన రూ. 9500 కోట్లను కేంద్రం జాతీయ స్థాయిలో కమిటీని ఏర్పాటు చేసి ప్రజలకు అందేలా చూడాలని యునైటెడ్ ఓటర్స్ సోషల్ ఫౌండేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఫౌండేషన్ నేషనల్ కన్వీనర్ ఎన్ దిలీప్ రావు మీడియాతో మాట్లాడారు. ఇన్సూరెన్స్ రెగ్యులారిటీ అథారిటీ వారు ఇచ్చిన సమాచారం మేరకు ఒక్క ఎల్ఐసి లోనే రూ.7100 కోట్లు ఉన్నట్లుగా తెలిపారు. ఈ సమాచారాన్ని తాము గత అక్టోబర్ లో రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ప్రకారం సేకరించినట్లు తెలిపారు. ఈ సంస్థలు అన్ క్లెమ్ గా ఉన్న ఈ సొమ్మును ప్రజలకు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. ప్రధాని మోడీ సైతం గతంలో ఈ విషయాన్ని బహిరంగ వేదికలపై తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. కనుక కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ సొమ్ము పై జాతీయస్థాయిలో కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఆయా సంస్థల్లో ఉన్న ప్రజల సొమ్మును



తక్షణమే ప్రజలకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తమిళనాడుకు చెందిన సి ఆర్ విజయనాథన్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ మల్లం వెంకటేష్ గౌడ్, హైకోర్టు అడ్వకేట్ గొల్లపూడి స్రవంతి, నేషనల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ సందీప్, డాక్టర్ మాణిక్ ప్రసాద్, శ్రీనివాస్ , విజయనాథన్ ,రాజిరెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగకు ఊరెళ్ళేవారికి మధురా నగర్ పోలీసుల సూచనలు...




సోమాజిగూడ /మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు ఇన్స్పెక్టర్ హెచ్. ప్రభాకర్ తెలిపారు. పండుగకు స్వగ్రామాలకు వెళ్లే నివాసితులు దొంగతనాల నివారణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా కాలనీల్లో నివాస సంఘాల గ్రూపుల ద్వారా జాగ్రత్త చర్యలపై సమాచార పత్రాల పంపిణీ చేయడంతో పాటు, ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలు మరియు నివాస ప్రాంతాల్లో అవగాహన పోస్టర్లు ఏర్పాటు చేశారు. అలాగే ఆటో వాహనాల ద్వారా ప్రకటనలు చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు అయన తెలిపారు. ఉరికి వెళ్ళే ముందు తమకు సమచారం ఇస్తే తమ పెట్రోలింగ్ సిబ్బంది తో పహరా నిర్వహించడం తో పాటు, ఉరికి వెళ్ళే ముందు ఇళ్లకు తాళాలు సరిగా వేసుకోవడం, విలువైన వస్తువులను సురక్షితంగా ఉంచడం, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు. ప్రజల సహకారంతోనే నేరాలను నివారించవచ్చని మధురానగర్ పోలీసులు తెలిపారు. అవగాహన కార్యక్రమం లో ఏస్. ఐ. లు భాను ప్రకాశ్ గౌడ్ , సాయి కుమార్ గౌడ్ , శ్రీనివాస్ లతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగకు ఊరు వెళ్తున్నారా..

**అయితే మీ యొక్క ఇంట్లో విలువైన వస్తువులను జాగ్రత్త చేసుకోగలరు**

**–కె. శశాంక్ రెడ్డి, ఏసీపీ, చిలకలగూడా డివిజన్**




సీతాఫలమండి, మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు హైదరాబాద్ నుంచి మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి తమ సొంత ఊర్లకు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు వెళ్తూ ఉంటారు. ఇట్టి సమయంలో వారు తమ ఇళ్లకు తాళాలు వేసి విలువైన వస్తువులను ఇంట్లో ఉంచి వెళ్తారు. ఇట్టి సమయంలో మీ ఇంట్లోని విలువైన వస్తువులను దొంగలు ఇదే అదనుగా భావించి దొంగతనం చేయడానికి అవకాశం ఉన్నది కనుక మీరు ఈ క్రింది జాగ్రత్తలు పాటించవలెను.

మీ ఇంట్లోని విలువైన వస్తువులు, బంగారము, సిల్వర్ మరియు నగదును మీ వెంట తీసుకొని వెళ్లగలరు.మీ వెంట తీసుకొని వెళ్లలేని పరిస్థితి ఉంటే బ్యాంకు లాకర్‌లో దాచుకోగలరు.ఇంట్లో మీ బంధువులను కానీ, తెలిసిన వారిని కానీ ఉంచి వెళ్ళండి. ఇంటి చుట్టుప్రక్కల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోగలరు, ఇట్టి కెమెరాల ఫుటేజి మీ పర్సనల్ సెల్‌ఫోన్‌లో కూడా రికార్డ్ అయ్యే విధంగా చూసుకోగలరు. మెయిన్ డోర్ యొక్క తాళము కనబడకుండా కర్టెన్ వేయవలెను.ఇంటి యొక్క వెనకవైపు డోర్ యొక్క గొల్లెము లోపల నుంచి జాగ్రత్తగా లాక్ చేసి వెళ్ళవలెను.మీరు పండుగవకు ఊరికి వెళ్లే ముందు మీ లోకల్ పోలీస్ వారికి తెలియజేయగలరు. క్రొత్త వ్యక్తులు ఎవరైనా వస్తే అలారం వచ్చే విధఃగా వసతులు ఉన్న సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోగలరు.ఇంటి బయట మరియు ఇంటి లోపల ఒక లైటు వేసి వెళ్లగలరు.

# హ్యాండ్ బాగ్ పోగొట్టుకున్న మహిళకు తిరిగి అప్పగించిన చిలకలగూడా పెట్రోకార్ 2 పోలీసులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కస్తూరిబా గాంధీ స్కూల్‌లో అడ్మిన్‌గా పనిచేస్తున్న పావని డ్యూటీకి వెళ్తున్న క్రమంలో తన హ్యాండ్ బ్యాగ్‌ని స్కూటీ ముందు పెట్టుకోగా పడిపోవడం జరిగింది. తిరిగి వచ్చి చూసుకోగా కనిపించకుండా పోయిందని తెలుసుకొని, తిరిగి వచ్చి వెతుకుతున్న క్రమంలో పెట్రోల్ కార్ 2 చిలకలగూడా ఎదురుపడగా, ఏడుస్తున్న మహిళను పోలీసులు విచారించగా హ్యాండ్ బ్యాగ్ పోగొట్టుకున్న విలువైన డాక్యుమెంట్స్, డబ్బులు, ఫోన్ కూడా అందులో ఉందని చెప్పగా, పోలీసులు కూడా తనతో పాటు చిలకలగూడ అంతా మెయిన్ రోడ్ వెతకగా వెంకటేష్ రైల్వే కోటర్స్ 369/7 ఇంటిముందు స్పీడ్ బ్రేకర్ దగ్గర బ్యాగు పడిపోగా అతను తీసుకున్నాడు. పోలీసులు కాల్ చెయ్యగా అతను స్పందించి, అక్కడకు వెళ్లి తీసుకొని తిరిగి పావని కి ఇవ్వడం జరిగింది. ఈ సంఘటన లో సకాలంలో స్పందించిన చిలకలగూడా పెట్రోల్ కార్ 2 సిబ్బంది సైదులు మరియు దేవేందర్‌లకు స్థానికులు అభినందనలు తెలిపారు.

# వడ్డేపల్లి రాజేశ్వరరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకురాలు దేశబత్తుల సుధారవి, కోటేశ్వరరావు, తెలంగాణ ఉద్యమకారుడు సునీల్ రెడ్డి, యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్, బాలానగర్ డివిజన్ నాయకులు నరేందర్ గౌడ్, ప్రదీప్ రెడ్డి తదితరులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు వారందరికీ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, 2026 సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో ప్రజాసేవలో మరింత చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# తూరగా జయ శ్యామలకు సత్కారం!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తురగా జయ శ్యామల రచించిన నవల పూర్ణిమ పల్లె సీమ పరిమళ గుబాళింపు అని తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య ఎన్ గోపి అభివర్ణించారు. త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై వంశీ సుధా రామ రాజు విజ్ఞాన పీఠం నిర్వాహణలో వంశీ ప్రచురణ తురగా జయ శ్యామల రచించిన పూర్ణిమ నవల పై సమీక్ష సదస్సు జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ గోపి మాట్లాడుతూ కథ నావలా రచయిత్రి గా ప్రసిద్ధి చెందిన జయ శ్యామల కథాంశాలు వాస్తవిక దృక్పథం తో ఉంటాయి అన్నారు వుద్వేగం కుతూహలం పూర్ణిమ నవల లో ధ్యోతక మవుతాయి అన్నారు ప్రముఖ పత్రికా రచయిత జి వల్లీశ్వర్ అధ్యక్షత వహించి మాటాడుతూ పూర్ణిమ నవల కథ ప్రతి వారి జీవితం లో తారస పడే సంఘటన లు పాత్రలతో ఉంటుంది అని వివరించారు సదస్సు లో రచయిత్రి లు అత్తలూరి విజయ లక్ష్మి జ్యోతి వాలభోజుల తదితరులు మాట్లాడారు వంశీ రామరాజు స్వాగతం పలికిన సభలో శైలజ సుంకరపల్లి పర్యవేక్షణ చేశారు.

# ఘనంగా శ్రీగిరి సుధాకర్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారులు, ప్రముఖ రాజకీయ, వ్యాపారవేత్త శ్రీగిరి సుధాకర్ రావు పుట్టినరోజును పురస్కరించుకొని అభిమానులు, శ్రేయోభిలాషులు, నాయకులు, కాలనీ వాసుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. సుధాకర్ రావు పుట్టినరోజు సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్, శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు అరేకపూడి గాంధీలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు తినిపించుకున్నారు.



# 10న సచివాలయనగర్ శ్రీ కన్వెన్షన్‌లో ప్రజ్ఞావంతులైన వారికి పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం

▶▶ సీనియర్ ప్రతిభా వంతులను సన్మానించుకుందాం ▶▶ యువ ప్రతిభా వంతలను ప్రోత్సహిద్దాం ▶▶ వనస్థలిపురం భక్త సమాజం

**అధ్యక్షులు మూర్తి, టిడిపి నాయకులు, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌: సంక్రాంతి సందర్భంగా జనవరి 10 వ తేదీన శనివారం ఉదయం 9.30 గంటలకు వనస్థలిపురం సచివాల యనగర్‌లోని శ్రీ కన్వెన్షన్ హాల్ వనస్థలిపురం భక్త సమాజం వారి చే బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత సహకారంతో వనస్థలిపురంలోని వివిధ రంగాలలో బహుముఖ ప్రజ్ఞావంతులైన 60 సంవత్సరములు వయసు పై బడిన ప్రముఖ ప్రజ్ఞావంతులను కమిటి ద్వారా నిర్ణయించి వారికి వనస్థలి జాతి రత్న పురస్కారాలు అందజేత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, బిఎన్‌రెడ్డినగర్ తెలుగుదేశం పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేతలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నాటక రంగం, సినిమా రంగం, టీవి రంగం, సమాజిక సేవ రంగం, పత్రికా రంగం, యోగ, సంగీతం తదితర అత్యున్నతమైన రంగాలలో నిష్ణాతులైన వారిని ఎంపిక చేసి ఈ పురస్కారం అందజేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి పురస్కారాల ద్వారా పెద్దలను గౌరవించుకునే సాంప్రదాయానికి వనస్థలిపురం భక్త సమాజం – యువ నాయకుడు గద్దె విజయ్‌నేత సారథ్యంలో కొత్త వరవడిని రాబోవు తరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలతో పాటు రేపు సమాజానికి ఉపయోగపడే యువకులను ప్రోత్సహించే కార్యక్రమంగా యువకులను ప్రోత్సహించే కార్యక్రమంగా యువకులకు ఆటల పోటీలు పెట్టి వారికి బహుమతి ప్రధానం కూడా అందజేయడం జరుగుతుందన్నారు. సమాజాన్ని నడిపించడానికి పెద్దల సూచనలు పెద్దల అవసరంతో పాటు వారు ఇచ్చిన సూచనలను అమలు పరుస్తూ కార్యక్రమాలు నిర్వహించడానికి విజయవంతం చేయడానికి యువకులు కూడా వనస్థలిపురం అభివృద్ధికి తోడ్పడాలని భావిస్తు యువకులకు బహుమతి ప్రధానం ద్వారా వారిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.. అటు యువకులను ఇటు పెద్దలను సమతుల్యం చేస్తు నిర్వహించే ఈ మహత్తర వనస్థలి జాతి రత్నాల పురస్కార మహోత్సవానికి కాలనీలోని అన్ని రంగాల ప్రముఖులు, యువకులు, కాలనీల వాసులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మూర్తి, గద్దె విజయ్‌నేత విజ్ఞప్తి చేశారు.

## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణకు ఆహ్వానం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఈ నెల 12న స్వామి వివేకానంద గారి జయంతిని పురస్కరించుకుని మోతి నగర్‌లో నిర్వహించనున్న స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతూ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని మూసాపేట్ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర స్వామి నాయకత్వంలో మూసాపేట్ డివిజన్ నాయకులు కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మూసాపేట్ డివిజన్ నాయకులు, మోతి నగర్ డివిజన్ నాయకులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వడ్డేపల్లి రాజేశ్వరరావు కి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కార్యక్రమంలో తాను తప్పకుండా పాల్గొంటానని స్పష్టం చేశారు. స్వామి వివేకానంద ఆశయాలు, భావజాలాన్ని సమాజంలో ఆచరణలోకి తీసుకువచ్చే దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఐలా కార్మికులకు ఐడి కార్డుల పంపిణీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఆటోనగర్‌లోని ఐలా కార్మికులకు వారి ఐడి కార్డులను పంపిణీ చేశారు. గురువారం ఆటోనగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ చేతుల మీదుగా కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంపెనీల యజమానులు ఐలా కార్మికులకు కావాల్సిన షూలు, గ్లౌజెస్ డ్రెస్సులు ప్రతి సంవత్సరం ఇవ్వాలని, ఇఎస్ఐ ప్రతి నెల జమచేయాలని, కార్మికులకు ఉద్యోగ బద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ సర్కిల్ సిఐటియు కన్వీనర్ చింతపల్లి కృష్ణయ్య, అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు ముషం నరహరి, ఐలా కార్మికులు పాల్గొన్నారు.

# యువత స్వయం శక్తితో ఉన్నతులుగా ఎదగాలి

▶▶ యువత ప్రతిభను పెంచుకొని – అవకాశాలను సృష్టించుకోవాలి

▶▶ ఆంజనేయ బ్యాటరీ షో రూమ్ ప్రారంభోత్సవంలో శ్రీ గాయత్రినగర్ కాలనీ అధ్యక్షులు నేనావత్ సూర్యనాయక్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ శివారు ఇంజాపూర్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆంజనేయ బ్యాటరీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీ గాయత్రినగర్ కాలనీ అధ్యక్షులు, బిఎన్ రెడ్డినగర్ డివిజన్, ఇంజాపూర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్ ముఖ్య అతిధిగా పాల్గొని నిర్వాహకులు బొడ్డుపల్లి కొండల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్య నాయక్ మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ప్రభుత్వం పై ఆధారపడకుండా స్వయం శక్తితో ఉన్నతులుగా ఎదగాలన్నారు. యువత దేశానికి వెన్నెముక అని అవకాశాల కోసం ఎదురు చూడకుండా ప్రతిభను పెంచుకొని అవకాశాన్ని సృష్టించుకొని స్వయం ఉపాధి వ్యాపార రంగాలను అలవర్చుకొని సమాజ శ్రేయస్సు కోసం పాటు పడాలని సూచించారు. నాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం సాగుతుదందని ఆ దిశగా షాప్ నిర్వాహకులు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్‌నాయక్, ఆంజనేయులు, సర్దార్ నాయక్, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# భీమ్ సింగ్‌ను గాంధీ ఆసుపత్రిలో అడ్మిట్ చేయించిన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నిన్న మేడిబావి పర్యటనలో బీమ్ సింగ్ కుటుంబాన్ని కార్పొరేటర్ సామల హేమ పరామర్శించగా ఆయనకు గుండెకు సంబంధించిన వ్యాధితో బాధ పడుతున్నట్లు తెలుసుకున్నారు. పేద కుటుంబానికి చెందిన భీమ్ సింగ్ కు ఒక్క కూతురు మాత్రమే ఆయన బాగోగులు చూసుకుంటుంది. ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందే స్తోమత లేక కార్పొరేటర్ డాక్టర్ సామల హేమను ఆశ్రయించగా అన్ని తానై గాంధీ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం అడ్మిట్ చేయించి వైద్యం చేయిస్తున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అడ్మిట్ అయిన భీమ్ సింగ్‌ను పరామర్శించి ఆయన కూతురుకు బరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కోరిన వెంటనే స్పందించిన గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ వాణి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కేటీఆర్ అసభ్య వ్యాఖ్యలను ఖండిస్తూ కూకట్పల్లిలో యూత్ కాంగ్రెస్ నిరసన




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై కేటీఆర్ అహంకారంతో చేసిన అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ కూకట్ పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జి సయ్యద్ ఖాలీద్ ఆదేశాల మేరకు, కూకట్పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి సలీం ఆధ్వర్యంలో కూకట్ పల్లి వై జంక్షన్ వద్ద కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ఇలాంటి వ్యాఖ్యలకు పాల్పడిన కేటీఆర్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు

# వృక్షో రక్షతి రహిత : డా. బి .నాగేందర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ః గిఫ్ట్ ఏ ప్లాంట్ ఛాలెంజ్ మేరకు వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి అనస్థిషియా డిపార్ట్‌మెంట్ హెచ్ఓడి డా. సదానా, అసోసియేట్స్, అసిస్టెంట్, సీనియర్ రెసిడెంట్స్ వైద్యులు వివిధ రకాల 20 మొక్కలను ఆసుపత్రి పచ్చదనం కోసం బహుకరించారు. గిఫ్ట్ ఎ ప్లాంట్ అనేది పర్యావరణ పరిరక్షణ కోసం, పచ్చదనాన్ని పెచ్చడం కోసం చేసే ఒక మంచి ప్రయత్నం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎమ్‌సి వైస్ ప్రిన్సిపఆల్ డా. ఉమాశంకర్, డా.సుజాత,ఆర్ఎమ్ఓ జయమాల, డా దామోదర్, డా. రాజ్‌కుమార్, డా. సంధ్య, డా. భార్గవ్ డా.జోహ్రా, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక బస్తీ సమస్యలు పరిష్కరించాలి

–పి. రవి ప్రసాద్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: పార్సిగుట్ట న్యూ అశోక్ నగర్ ఎల్. నారాయణ నగర్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ పాదయాత్ర లో పాల్గొని హనుమాన్ దేవాలయ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి చెత్త కుళ్ళిపోయిన వస్తువులను జీహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులు మందిర పరిసరాలు శుభ్రపరచడం జరిగిందని రవిప్రసాద్ గౌడ్ తెలిపారు.

# మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన ముద్దగౌని

**శాలువాతో సత్కరించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన రామ్మోహన్‌గౌడ్**



వనస్థలిపురం, మేజర్‌న్యూస్‌ః నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఐటి శా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, టి పిసిసి మాజీ కార్యదర్శి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ పార్టీ నాయకులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా మంత్రిని శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మైనంపల్లి హన్మంతరావు జన్మదినోత్సవం సందర్భంగా...

# మౌలాలిలో పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పుట్టినరోజు సంబరాల సందర్భంగా గురు వారం మౌలాలి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేట ర్ పోతుల ఉమామహేశ్వరి యాదవ్,డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ ఆధ్వ ర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మది నోత్సవ సంబురాలను పురస్కరించుకుని మౌలాలి డివిజన్ లో గత కొద్ది రోజులుగా వరుసగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వ హిస్తున్న కాంగ్రెస్ శ్రేణులను ఆయన అభినం దించారు. పేదలకు ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలు విరివిగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు పోతుల ఉమామహేశ్వరి వినోద్ యాదవ్ దంపతులను ఆయన ప్రత్యే కంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.కే శ్రీనివాస్, సీనియర్ నాయకు లు గుండా నిరంజన్ కపిల్, వెంకన్న హమీద్ భాయ్, ఫారుక్, భాస్కర్, శివాజీ, చందు, ఎల్లం, గడ్డం సత్తి, ప్రేమ్ చరణ్, దేవసహాయం, నర్సింగ్ రావు, కృష్ణ,యూత్ కాంగ్రెస్ అజయ్, మైనారిటీ నేత షకీల్, పాండురంగాచారి, బన్నీ, మహిళా నాయకురాళ్ళు భాగ్యరాణి, మైముదా, షేక్ జాన్ బీ, సునీత, పద్మ, కాసింబి, అనిత తదితరులు పాల్గొన్నారు

# క్రీడా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాను క్రీడల్లో ముందుంచాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిఅన్నారు. గురువారం జింఖానా గ్రౌండ్‌లోలో సి.ఎం. కప్ రెండో ఏడిషన్‌ను జిల్లా అదనపు కలెక్టర్ జి. జితేందర్‌రెడ్డితో కల్సి కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడల రంగానికి అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తుందని,జిల్లానుంచి అన్ని క్రీడల్లో క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆమె ఆకాంక్షించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా విద్యార్థులనుంచి గౌరవ వందనంను స్వీకరించారు. హైదరాబాద్ జిల్లా క్రీడా కార్యక్రమాల్లో భాగంగా ఆనేక క్రీడల్లో పాల్గొనడంలో జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో ఉందని, ముఖ్యమంత్రి కప్‌లో పాల్గొనేందుకు ఎంతో ఉత్సాహంగా సిద్ధమై ఉన్న యువ క్రీడాకారులను చూడడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె వారిని అభినందించారు. సి.ఎం. కప్ రెండో ఏడిషన్ ప్రస్తుతం కొనసాగుతుండడంతో గ్రామ పంచాయతీ స్థాయినుంచి మండల,నియోజకవర్గ,జిల్లా ,రాష్ట్ర స్థాయివరకు ఈ పోటీలు నిర్వహించబడుతున్నాయిని ఆమె చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలు హైదరాబాద్‌లో జరుగనున్నాయని, ఈ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరు తమ నైపుణ్యతను చూపి క్రీడల్లో గెలవాలనిన ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం, జిల్లా యువజన క్రీడల అధికారి సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వినీల, వివి ధ పాఠశాలల ఉపాధ్యాయులు, పి.ఈ.టి.లు, వివిధ కళాశాలలు,పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీపీల సివిల్ పనుల్లో వేగం పెంచాలి : జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నగర శివార్లలో మురుగునీటి శుద్ధి కోసం నిర్మిస్తున్న కొత్త సీవరేజి ట్రీట్మెంట్ ప్లాంట్ల () నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ () అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో అమృత్-2.0 ( 2.0) పథకం కింద చేపట్టనున్న 39 ఎస్టీపీల పురోగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు.

సమీక్షలోని ముఖ్యాంశాలు:

ప్రణాళికాబద్ధమైన పనులు: అనుమతులు లభించిన చోట వెంటనే సాయిల్ టెస్టులు పూర్తి చేసి, పనులు ప్రారంభించాలని ఎండీ ఆదేశించారు.

15 రోజుల చెక్-లిస్ట్: ప్రతి ఎస్టీపీకి సంబంధించి పక్షం రోజులకు ఒకసారి పూర్తి చేయాల్సిన పనులపై ప్రత్యేక చెక్-లిస్ట్ రూపొందించుకోవాలని, అది సైట్ ఇంజనీర్ల వద్ద అందుబాటులో ఉండాలని సూచించారు.

భూ వివాదాల పరిష్కారం: భూమి సమస్యలు ఉన్న చోట స్థానిక కలెక్టర్లతో సమావేశమై సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఎస్టేట్ ఆఫీసర్‌కు సూచించారు. వివాదాలు పరిష్కారం కాని పక్షంలో ప్రత్యామ్నాయ స్థలాలను అన్వేషించాలని కోరారు.

నూతన సాంకేతికత: స్థలం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఎక్కువ సామర్థ్యం గల ప్లాంట్లు నిర్మించేందుకు వీలుగా ఆధునిక టెక్నాలజీని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు వివరాలు:ఔటర్ రింగ్ రోడ్ () పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ప్రభుత్వం రూ. 3,849.10 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టింది. మొత్తం ఎస్టీపీలు: 39 మొత్తం సామర్థ్యం: 972 ఎమ్మెల్డీలు () ప్యాకేజీ-1: 16 ఎస్టీపీలు (493.50 ఎమ్మెల్డీలు) - వ్యయం: రూ. 1,878.55 కోట్లు. ప్యాకేజీ-2: 22 ఎస్టీపీలు (471.50 ఎమ్మెల్డీలు) - వ్యయం: రూ. 1,906.44 కోట్లు. పి పి పి మోడ్ (పటేల్ చెరువు): 1 ఎస్టీపీ - వ్యయం: రూ. 64.11 కోట్లు.నిర్మాణ ప్రాంతాలు:అమీన్‌పూర్, తెల్లాపూర్, నర్సింగి, పీర్జాదిగూడ, నాగారం, ఫతే నగర్, మీర్‌పేట్, కాప్రా, రవిర్యాల్, బొంగులూరు వంటి ప్రాంతాల్లో ఈ ప్లాంట్లు అందుబాటులోకి రానున్నాయి.ఈ సమావేశంలో జలమండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్, ఇతర ఉన్నతాధికారులు మరియు నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ పరిధిలో మెగా ఈ-వేస్ట్ శానిటేషన్ డ్రైవ్

**- ఈ నెల 12, 13 తేదీల్లో 300 వార్డుల్లో నిర్వహణ -నగర ప్రజలు చురుకుగా పాల్గొనాలని జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి.కర్ణన్ పిలుపు**

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):పర్యావరణ పరిరక్షణతో పాటు సుస్థిర పారిశుద్ధ్య లక్ష్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) స్వచ్ఛ భారత్ మిషన్లో భాగంగా మెగా ఈ-వేస్ట్ శానిటేషన్ డ్రైవ్ను జనవరి 12, 13 తేదీల్లో నగరవ్యాప్తంగా 300 వార్డుల్లో నిర్వహించనుంది.

ఈ డ్రైవ్ ద్వారా ప్రజల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించడంతో పాటు, నివాస, వాణిజ్య, ప్రజా ప్రాంతాల నుంచి ఈ-వేస్ట్‌ను సేకరించి శాస్త్రీయంగా ప్రాసెస్ చేస్తారు.

ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, ఏసీలు, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు, టీవీలు, బ్యాటరీలు, యూపీఎస్‌లు, పవర్ బ్యాంకులు వంటి వివిధ రకాల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఈ డ్రైవ్‌లో సేకరించనున్నారు.

ఈ కార్యక్రమాన్ని హైమ్స్‌వ్ లిమిటెడ్ సహకారంతో అమలు చేయనుండగా, ప్రతి సర్కిల్‌కు ప్రత్యేకంగా బ్రాండెడ్ ఈ-వేస్ట్ సేకరణ వాహనాలను ఏర్పాటు చేయనున్నారు. సేకరించిన ఈ-వేస్ట్‌ను దుండిగల్‌లోని అధీకృత ఈ-వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్‌కు తరలించి నిబంధనల ప్రకారం నిర్వహించనున్నారు.

జనవరి 9 నుంచే పారిశుద్ధ్య సిబ్బంది, ఆర్‌డబ్ల్యూఏలు, ఎన్‌జీవోలు, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రతి వార్డులో తాత్కాలిక ఈ-వేస్ట్ సేకరణ కేంద్రాలను గుర్తించారు.

ఈ డ్రైవ్‌ను విజయవంతం చేయాలని జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, పారిశుద్ధ్య అధికారులకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాలు జారీ చేశారు.





ఈ-వేస్ట్ సరైన నిర్వహణ ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నగర ప్రజలు చురుకుగా పాల్గొనాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ పిలుపునిచ్చారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

## గచ్చిబౌలి జెడ్ పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్..

### పంపిణీ చేసిన రవికుమార్ యాదవ్





కొండాపూర్,మేజర్ న్యూస్ : పేద విద్యార్థులు ఉత్తమంగా చదువుకోవాలనే లక్ష్యంతో గత కొన్ని సంవత్సరాలుగా సందయ్య మెమోరియల్ ట్రస్ట్, ఆర్.కే.వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం పలు విద్యా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి, ట్రస్ట్ సెక్రటరీ, ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ యాదవ్ తెలిపారు.ఈ క్రమంలో గచ్చిబౌలి జెడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్‌లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు నిపుణులైన ఉపాధ్యాయుల సలహాలు, సూచనలతో ప్రత్యేకంగా రూపొందించిన “ఆల్ ఇన్ వన్” స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా సుమారు 120 మంది విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, తన తండ్రి, మాజీ శాసనసభ్యులు భిక్షపతి యాదవ్ గారు ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడాలనే సదుద్దేశంతో విద్యారంగంలో సేవా కార్యక్రమాలు చేపడుతుంటారని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ తాను కూడా గత కొన్ని సంవత్సరాలుగా పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.రానున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకొని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఈ స్టడీ మెటీరియల్‌ను ప్రత్యేకంగా తయారు చేయించామని, విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకొని 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు ఆటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాల్గొని, మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉన్నత విద్య కోసం తమ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, ఉపాధ్యాయులు మహేష్ గౌడ్, ఆంజనేయులు సాగర్, రవి నాయక్, భాస్కర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సాయికుమార్ పటేల్, సంతోష్, మన్యం కొండ సాగర్, అశోక్, మల్లేష్, వెంకటేష్, ఆత్మారాం, మోహిత్, రాము, షణ్ముఖ్, నాగులు తదితరులు పాల్గొన్నారు.

## వికేర్‌లో సింగిల్-డే ఫేషియల్ ఆర్కిటెక్చర్

### -సంస్థ సీఈఓ ముకుందన్ సత్యనారాయణ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:దేశంలోనే తొలిసారిగా సింగిల్-డే ఫేషియల్ అర్కిటెక్చర్ ను ప్రముఖ అడ్వాన్స్ డ్ స్కిన్ అండ్ ఎస్తేటిక్ కేర్ సంస్థ అయిన వికేర్ ప్రవేశపెట్టింది.నూతనంగా హైదరాబాద్ లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేసింది. సెంటర్ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీటి నివేతా పెతురాజ్ హాజరయ్యారు. సెంటర్ ను ప్రారంభించి కాసేపు సందడి చేశారు. ఆమె మాట్లాడుతూ సెంటరును ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. తాను అందం విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా చక్కెరను తినను అని చెప్పారు. చెన్నై తరువాత హైదరాబాద్ లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను వికేర్ ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సంస్థ సీఈఓ ముకుందన్ సత్యనారాయణన్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ఒకే రోజులో చేసే ఫేషియల్ ఆర్కిటెక్చర్ ను పరిచయం చేశామన్నారు. ఇందుకు ఏడు రకాల అత్యాధునిక లేజర్ టెక్నాలజీను వాడుతున్నాం అన్నారు. ఈ విధానం ద్వారా తొలి రోజు నుంచే ఫలితాలను పొందవచ్చని పేర్కొన్నారు. అంతేకాకుండా 90 రోజుల వ్యవధిలో అందమైన ముఖం సొంతం చేసుకోవచ్చని వివరించారు. వికేర్ గ్రూప్ వ్యవస్థాపకురాలు, మేనేజింగ్ డైరెక్టర్ కరోలిన్ ప్రభా 80కి పైగా స్కిన్ క్లినిక్స్ తో వికేర్ ను విజయవంతంగా నడుతుతున్నారని తెలియజేశారు. తాను 22 సంవత్సరాలకు పైగా ట్రైకాలజీ, కాస్మిటిక్ సైన్సెస్, న్యూట్రాస్యూటికల్స్, వెల్నెస్ రంగాల్లో అనుభవంతో పరిశోధన ఆధారిత ఆధునిక చికిత్సను సంప్రదాయ వైద్యాన్ని సమన్వయ పరుస్తూ సేవలందిస్తున్నానని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న ఎస్తేటిక్ ప్రమాణాలకు అనుగుణంగా సమగ్ర పరిష్కారాలను అందించడమే సంస్థ లక్ష్యమని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు, హెల్త్ కేర్ నిపుణులు, ఇండస్ట్రీ నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

## తమ అభిమాన నేత మైనంపల్లి పుట్టినరోజు సందర్భంగా... భరత్ నగర్‌లో సందడిగా ముగ్గుల పోటీ

### - ముగ్గుల పోటీకి విశేష స్పందన - దళిత బహుజన సేవా సంఘం ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ









మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈ నెల 10వ తేదీన కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్ ఛార్జ్, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, మైనంపల్లి హన్మంతరావు జన్మోత్సవం పురస్కరించుకుని గురువారం మౌలాలిలో ముగ్గుల పోటీలు నిర్వహించా రు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు షేక్ జాన్ బీ పర్యవేక్షణలో దళిత బహుజన సేవా సంఘం ప్రతినిధి ఎస్.రాజేశ్వరి ఆధ్వ ర్యంలో భరత్ నగర్ చౌరస్తాలో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలకు స్థానిక మహిళలు నుంచి విశేష స్పందన లభించింది. ఈ ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి హజరై మహిళలు వేసిన రంగు రంగుల ముగ్గులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళల ఆధ్వర్యంలో ఇంత పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహించడం, ఈ ముగ్గుల పోటీలలో విజేతలతో పాటుగా పాల్గొన్న వారందరికీ ప్రోత్సహక బహుమతు లు అందించటం మంచి సంప్రదాయమన్నా రు. మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలకు కొత్త ఏడాదిలో ఒకే సారి రెండు పండుగల సంబురం వచ్చిందని, ఒకటి సంక్రాంతి పండుగ అయితే, మరొకటి మన ప్రియతమ నేత , ప్రజానాయకుడు, మల్కాజిగిరి అభివృద్ధి స్ఫూర్తి ప్రధాత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పుట్టినరోజు పండు గ అన్నారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సంబురాలు, మన హన్మంతన్న పుట్టినరోజు సంబురాలు మల్కాజిగిరి నియోజకవర్గంలో మైనంపల్లి హన్మంతన్న అభిమానులు, పార్టీ శ్రేణులు అందరూ వివిధ డివిజన్ లలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఘనంగా జరుపుకోవటం సంతో షకరమన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే గ్రేట ర్ ఎన్నికలలో మౌలాలిలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం కోసం ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పని చేయాలని ఆయన సూచించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకురాలు షేక్ జాన్ బీ , దళిత బహుజన సేవా సంఘం ఎస్.రాజేశ్వరి మాట్లాడుతూ పేదల పెన్నిధి, అను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, తన సేవలు అందజేసే మైనంపల్లి హన్మం తన్న ఆయు: ఆరోగ్యాలతో నిండు నూరేళ్ళు సంతోషంగా ఉండాలని రానున్న రోజలలో అత్యున్నత పదవి పొంది, ప్రజలకు సేవ చేసే అదృష్టం ఆయనకు ఆ దేవుడు కల్పించాలని ఆకాంక్షించారు. రంగోలి పోటీ లో మహిళలు వేసిన ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ ముగ్గుల పోటీలో 50 మంది పాల్గొనగా ప్రథమ బహుమతి రోహిణి కి, ద్వితీయ బహుమతి శ్వేతకి, తృతీయ బహుమతి జ్యోతికి లభించింది. కాంగ్రెస్ నేత గుండా నిరంజన్, ఉమామహేశ్వరీ ,షేక్ జాన్ బీ, రాజేశ్వరి చేతులు మీదగా విజేతలకు చీరలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత వెంకటేష్ ఆర్థిక సహాకారంతో ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకి చీర లను ప్రోత్సహక బహుమతిగా అందజేయ టం విశేషం. అనంతరం మహిళలందరూ కలిసి కేక్ ను కట్ చేసి, హ్యాపీ బర్త్ డే హన్మం తన్న అంటూ...త అభిమాన నేత మైనంపల్లి హన్మంత రావు కు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, నిరంజన్, మౌలాలి డివిజన్ అధ్య క్షుడు పోతుల వినోద్ యాదవ్, కంటెస్టెడ్ కార్పొ రేటర్ పోతుల ఉమామహేశ్వరీ యా దవ్, కాలనీల ఫెడరేషన్ అధ్యక్షుడు చుంకు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంక న్న, మందభాస్కర్, శివాజీ, షకీల్,చందు, అజ య్, బన్నీ, మహిళలు మహమూద బేగం, భాగ్యరాణి, కాసింబి, పద్మ, సునీత, అనిత , పద్మావతి, షమీం తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధే లక్ష్యం







హయత్ నగర్, మేజర్ న్యూస్ః కాలనీల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని బీఆర్ ఎస్ నాయకు జక్కిడి రఘువీర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో శనివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కమ్యూనిటీ హాల్ వద్ద బోరు వేయించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని, ప్రజా సేవే లక్ష్యంగా, అభివృద్ధే ఆయుధంగా ముందుకు సాగుతున్న మా ప్రయాణంలో ఇది మరో ముఖ్యమైన అడుగు అని, భవిష్యత్తులో కూడా వారికి ఏ సమస్య వచ్చినా ఒక కుటుంబ సభ్యుడిగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. బోరు వేయించిన ఎమ్మెల్యేకు జక్కిడి రఘువీర్‌రెడ్డి కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షుడు పోచబోయిన జగదీష్ యాదవ్, ఎల్.బి.నగర్ నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురా రంగీశ్వరి, మహేష్ రెడ్డి, సాయినగర్ కాలనీ అధ్యక్షు యుగేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, బీమిడి వెంకట్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, వెంకట్, కాలనీ పెద్ద, సంక్షేమ సంఘం ప్రతినిధు, కాలనీ నివాసు, మహిళ, కార్యకర్త తదితరు పాల్గొన్నారు.